# ప్రజాస్వామ్యము - యమ్మనూరు ప్రభాకర రెడ్డి - 30-01-2004

ఆన్న పౌరుడ అలకించుము     విన్నవించుట మా విధి
ప్రజాస్వామ్యము అన్నది     ప్రజల చేతిలో పెన్నిది
చరిత పుట్టిన నాటి నుండే     పుట్టినది ఈ స్వామ్యాము
పుట్టిముంచే పలురకాలు     కాలదోషము పట్టితే
చిట్టచివరకు మిగిలిన     ఆణిముత్యమేస్వామ్యము

జగతిలోన జాగృతైన     జాతులందరు మెచ్చిన
ప్రజపాలన ప్రజలపాలన     సౌదామున నీ వుంటివి
నీదు చేతలు నీదు రాతలు మార్చును ముమ్మాటికి
మేలుకొని ఇక ఏలుకో     నీ ఆశలన్నీ తీరగా

ఓట్లపండుగ నోట్లపండుగ     కాదురా ఓ సోదరా
మనము కట్టేపన్నులకు     మనము కోరే సేవలకూ
లంకె కుదరగా సేవచేయు     లెంకలెన్నిక తెలుసుకో

**కలవారి కాలమే కలికాలం** - యమ్మనూరు ప్రభాకర రెడ్డి - 30-01-2004

కలవారి భోజ్యం ఇల ప్రజాస్వామ్యము

కారాదు కారాదు కానేకారాదు

కులగజ్జి మతపిచ్చి

దనభలం నీడలో ముదిరి పోతున్నాయి

మనం కూర్చిన దనమే మన శ్రమల పలమే

మన గొంతు కోయగా వారి చేతిలో మెరిసే

మనకు సేవలు చేయు మన సేవకుల మనం

అచి తూచి గిచి ఎన్నుకున్నమంటే

మనకు సవుక్యము కూడును

ప్రజల స్వామ్యము నిలుచును

**నాయనా కృష్ణమ్మ వచ్చింది** – యమ్మనూరు ప్రభాకర రెడ్డి – 24-09 – 2005

నాయనా  ఎక్కడున్నావు స్వర్గం లోనా  నరకంలో నా

ఎక్కడవున్నా నీకో శుభవార్త

నాయనా కృష్ణమ్మ  వచ్చింది

గలగలా కృష్ణమ్మ కదలివచ్చింది

6 0 వ  దశాబ్ది లో నువన్నావు

" అరుదైన త్యాగములందించి సోదరుల

కాదరువు సంపదల కాలవా లంబయిన

సాగరము  కట్టించి  సాయపడి , సంగటిని

కారమ్ములోనద్ది  గతిలేక , తినలేక

ఆకాశమును జూచి  అలమటిస్తున్నరు

కృష్ణ నీటికి జట్టు లైయి – రాభట్ట

గోరరేటికి చట్టులై"

నాటి మీ తరం  కోరిక

నేటి మా  తరంలో  తీరింది

నాయన  కృష్ణ మ్మ  వచ్చంది

బ్రహ్మం సాగరులో  కుదురుగా వదగమని

కృష్ణ మ్మ ను  వెడుకొన్నాను

అక్కడవున్న మనవా ల్లందరి కి

నిళ్ళకో సం  ఆరాటంతో  పోరాటంచేసిన

మనవా ల్లందరి కి  చెప్పు

కృష్ణమ్మ వచ్చింది అని చెప్పు